క్లుప్తంగా

జాబ్‌మేళా వాయిదా

కురుమద్దాలి(పామర్రు): మండలంలోని కురుమద్దాలిలోని కొనరాజు పూర్ణచంద్రరరావు కమ్యూనిటీ హాల్లో మంగళవారం జరగాల్సిన జాబ్‌మేళా భారీ వర్షాల కారణంగా వాయిదా పడినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్‌బాబు సోమవారం తెలిపారు. తదుపరి తేదీని పత్రికాప్రకటన ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం

వింజరంపాడు(పెదపారుపూడి): భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవటంతో ప్రభుత్వం విఫలమైందని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని వింజరంపాడులో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల నుంచి పంట పొలాల్లో ముంపు నీటినిక సంబంధించి కనీస చర్యలు అధికారులు తీసుకోవటం లేదన్నారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించపోతే ఆందోళన చేస్తామన్నారు. సర్పంచ్ కొమ్మ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్నారి, అశోక్ పాల్గొన్నారు.

సత్వర చర్యలు అవసరం

గుడ్లవల్లేరు: భారీ వర్షాలకు మునక బారిన పడి నానుతున్న వరి పొలాలకు సత్వర చర్యలు అవసరమని డీఏఓ ఎస్.పద్మావతి అన్నారు. వడ్లమన్నాడులో మునక బారిన వరి పొలాలను సోమవారం పరిశీలించారు. పిలక దశలో సాధారణ వరి రకాలు ఐదు రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉందని పద్మావతి అన్నారు. పిలక దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా 20 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలన్నారు. రైతు సంఘ నాయకుడు ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఇరిగేషన్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

పామర్రు: మండలంలోని ఇరిగేషన్ , డ్రెయినేజీ గట్లను ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని పామర్రు ఇరిగేషన్ ఏఈఈ విన్నకోట నాగ వెంకట రామ్‌కుమార్ అన్నారు. స్థానిక చల్లపల్లి రోడ్డులోని నాగులేరు కాలువ ఎడమ గట్టున ఉన్న పామర్రు మురుగు డ్రెయిన్‌ను సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పామర్రు చానల్ గట్లపై ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఆక్రమణలను తొలగింపునకు ఆ ప్రాంతంలో సర్వేలను నిర్వహించాలని రెవెన్యూ శాఖకు తెలియజేశామన్నారు.

క్షణ క్షణం.. భయం భయం

- గంట గంటకూ పెరిగిన వరద ఉద్ధృతి
- లంక గ్రామాల్లో పరిస్థితి దారుణం
- తోట్లవల్లూరు మండలంలో పడవ మునక



నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే కుమార్‌రాజా



వరద బాధితులను పడవలో నది ఒడ్డుకు తీసుకొస్తున్న సిబ్బంది



పాముల లంక నుంచి పడవలోని దివ్యాంగుడిని పునరావాస కేంద్రానికి తరలిస్తున్న సిబ్బంది

పామర్రు(తోట్లవల్లూరు): ప్రకాశం బ్యారేజ్ నుంచి వస్తున్న వరద నీరు గంట గంటకు పెరుగుతూ ఉండటంతో తోట్లవల్లూరు మండలంలోని లంక గ్రామాలు ప్రమాదపుటంచున చేరాయి. లంక గ్రామాల్లోని ప్రజలు ఆదివారం రాత్రి అంతా భయం భయంగా గడిపారు. సోమవారం తెల్లవారేసరికి వరద ఉద్ధృతంగా మారడంతో భయం మరింత తీవ్ర తరంగా మారిందని పాముల లంక వాసులు తెలిపారు. పాములలంకలో మొత్తం 700 మందికిపైగా జనాభా ఉంటే సోమవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు 513 మందిని నది ఒడ్డుకు చేర్పించారు. మిగిలిన వారిని కూడా పడవల్లో ఒడ్డుకు తీసుకురావాల్సి ఉంది.

వరద ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి సవిత

తోట్లవల్లూరు మండలంలో కృష్ణానది పరివాహక ప్రాంతాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పరిశీలించారు. వరద పరిస్థితిని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తగు విధమైన తక్షణ చర్యలు నిర్వహించి వరద బారి నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్పించాలని ఆదేశించారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నది ఒడ్డుకు వచ్చే బాధితులను పరామర్శించారు. అనంతరం వారిని స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలింపు చర్యలు చేపట్టారు.

పడవ మునక.. అందరూ క్షేమం

తోట్లవల్లూరు మండలం ఐలూరుకు సమీపంలో కనిగిరిలంక నుంచి ములకలపల్లికి పడవలో వస్తున్న ముగ్గురు గ్రామస్తులు, ఇద్దరు పడవ నిర్వాహకులు, ముగ్గురు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది మొత్తం ఎనిమిది మందితో వస్తున్న పడవ వరద ఉద్ధృతికి తిరగబడింది. దీని వెనుకాలే వస్తున్న మరొక బోటు అందులోని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అందరూ కలిసి తిరగబడిన పడవలోని వారిని కాపాడారు.

నీటమునిగిన ఉద్యాన పంటలు

పమిడిముక్కల: మండలంలోని లంకపల్లి, ఐనపూరు గ్రామాలు కృష్ణానది కరకట్ట వెంబడి ఉన్నాయి. నదిలో వరద ఉధృతి పెరిగి కరకట్ట అంచులకు తాకింది. దీంతో ఆ రెండు గ్రామాల పరిధిలో మూడు చోట్ల కరకట్ట కోతకు గురికాగా అధికారుల యుద్ధప్రాతిపదికన ఇసుకబస్తాలతో పూడ్చించారు. ఉద్యాన పంటలైన పసుపు, కంద, అరటి, మిర్చి పూర్తిగా నీటమునిగాయి. జేసీ గీతాంజలి శర్మ, ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఐనపూరు వద్ద వరద ఉద్ధృతిని పరిశీలించారు.

రైతులను ముంచిన భారీ వర్షాలు

గుడ్లవల్లేరు: మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు రైతులకు తీరని నష్టం వాటిల్లింది. రోజుల తరబడి వర్షపునీటిలో నానుతున్న పొలాలు కుళ్లిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న వడ్లమన్నాడు డ్రెయిన్ కారణంగా డోకిపర్రు, వడ్లమన్నాడు ప్రాంతాల్లో ఇప్పటికి 1,250 ఎకరాలు నీటిలో నానుతున్నాయని రైతులు వాపోయారు.



డోకిపర్రు గుర్రపు దొడ్డిలో నీట మునిగిన వరిని చూపుతున్న రైతులు

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలంలో వరద ప్రభావంతో నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తోట్లవల్లూరు మండలంలో వరద ప్రభావితప్రాంతాలను, స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావంతో అనేక మంది నివాసాలను కోల్పోయారని, రైతుల పంటలు నీటిపాలయ్యాయన్నారు. తక్షణమై బాధిత కుటుంబాలకు తగు విధమైన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రంలోని బాధితులకు సమయం దాటినా భోజనం పెట్టక పోవడంపై నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లంక గ్రామాల్లో ఇంకా మిగిలి ఉన్న వారిని కూడా సత్వరమే కేంద్రాల వద్దకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

పైర్లను కాపాడుకోండి

ముదినేపల్లి రూరల్: భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను కాపాడుకునేందుకు రైతులు తక్షణమే చర్యలు చేపట్టాలని తహసీల్దార్ షేక్ సుభాని, మండవల్లి సబ్ డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి, మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ రైతులను కోరారు. వర్షాల వలన ముంపు బారిన పడ్డ ఊటుకూరు, దేవపూడి, వణుదుర్రు, ఉప్పరగూడెం, కోమర్రు గ్రామాల్లోని పొలాలను అధికారులు సోమవారం పరిశీలించారు.

మట్టి దిబ్బలతో అవరోధం

కైకలూరు: వరద నీటిని సముద్రానికి పంపించే క్రమంలో ప్రధాన భూమిక పోషించే సర్కారు కాలువ వారధి అడుగు భాగాన కాంట్రాక్టర్ వదిలిన మట్టి దిబ్బల వలన నీటి ప్రవాహానికి అవరోధం కలుగుతోందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఆరోపించారు. వరద నీటితో ముంపు బారిన పడుతున్న కొల్లేరు గ్రామాలను ఆయన సోమవారం పరిశీలించారు. ముందుగా మండవల్లి మండలం పెదఎడ్లగాడి వంతెన వద్ద ఖానాలలో పెరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. మండవల్లి తహసీల్దారుతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మట్టి దిబ్బల తొలగింపుపై కలెక్టర్‌కు వివరిస్తానని ఎమ్మెల్సీ చెప్పారు.

వరద బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కలెక్టర్ బాలాజీ

పామర్రు(తోట్లవల్లూరు): పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు నాణ్యమై ఆహారం అందించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం సందర్శించి, వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో తీసుకుంటున్న సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా స్థానిక నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గంలో వరద పరిస్థితి, సహాయ కార్యక్రమాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ లంక గ్రామాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయ కార్యక్రమాలు ఇప్పటికే పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డీపీఓ నాగేశ్వర నాయిక్, తహసీల్దార్ కుసుమకుమారి పాల్గొన్నారు.

ముంపులోనే వరి పంట

గుడివాడరూరల్: మూడు రోజులు కురిసిన వర్షాలకు గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో ఎనిమిది వేల ఎకరాలు వరి పంట నీట మునిగిపోయింది. సోమవారం వరకు పంట పొలాల్లో నీరు బయటకు పోయే మార్గాలు కన్పించ లేదు. దీనికి డ్రెయినేజీ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ముంపు ఉన్న బుడమేరు పరివాహక ప్రాంతాలైన పుట్టగుంట, ఎల్ఎన్‌పురం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాల్సిన వసతులను అధికారులు కల్పించారు.

పుట్టగుంటలో..

నీట మునిగిన వరి పంట పొలాలను వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించి రైతులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పుట్టగుంటలో వ్యవసాయశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి అధికారులతో కలసి పంట పొలాలను పరిశీలించి అంచనాలను రూపొందిస్తున్నారు. సుమారు 2,800 ఎకరాల వరి నీట మునిగిందని అధికారుల అంచనా వేశారు. గుడివాడ మండలంలోని పెద ఎరుకపాడు, తటివర్రు గ్రామాల్లో ఏఓ అనంతలక్ష్మి శాస్త్రవేత్తలతో కలసి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. రెండు వేల ఎకరాలు పంట నీట మునిగినట్లు అంచనా వేశారు. గుడ్లవల్లేరు మండలంలో 3,800 ఎకరాలు వరి నీట మునిగినట్లు అధికారులు అంచనాలు రూపొందించారు.

పామర్రు: పామర్రు, నిమ్మకూరు, రాపర్ల, నెమ్మలూరులో ముంపుకు గురైన వరి పొలాలను వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. మచిలీపట్నం డీఆర్సీ జిల్లా ట్రెయినింగ్ కో–ఆర్డినేటర్ కె.జ్యోతి రమణి, డీఆర్సీ ఏడీఏ శ్రీనివాస రావు, ఏఓ పద్మజ, శాస్త్రవేత్తలు డాక్టరు సుధా రాణి, పద్మావతి, మంజువాణి, ఏడీఏ స్వర్ణలత, ఏఓ శివనాగరాణి పాల్గొన్నారు.

పేదల దేవుడు వైఎస్సార్

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు



కైకలూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



వీరంకిలాకులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, నాయకులు



బొమ్మినంపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దూలం వినయ్

పమిడిముక్కల: పేదల దేవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పమిడిముక్కల, వీరంకిలాకు సెంటర్, కపిలేశ్వరపురం, ఐనపూరు గ్రామాల్లో మహానేత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పూలమాలేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక 35వ వార్డు వర్లవీధిలో వైఎస్సార్ సీపీ నాయకులు దివంగత నేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యెషయ్య, క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, జిల్లా కార్యదర్శి వెంపటి సైమన్, బీసీ సెల్ అధ్యక్షుడు నయనవరపు శేషుబాబు, నాయకులు చిన నారాయణరెడ్డి, రామ్మోహన్, ఆంజనేయప్రసాదు, జూనియర్ జమదగ్ని, మహిళా నాయకులు రమీజా, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

– నెహ్రూచౌక్ సెంటర్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కర్రే నాని బి. జితేంద్ర, పంతగాని సురేష్, ప్రశాంత్, రామకృష్ణ, చుండూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో..

కై కలూరు: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కైకలూరు సంత మార్కెట్ వద్ద 24 అడుగుల వైఎస్సార్ భారీ విగ్రహానికి నాయకులతో కలిసి సోమవారం నివాళులర్పించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. కొట్టాడలో, కలిదిండి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు జాన్‌బాషా, కందుల వెంకటేశ్వరరావు వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. మండవల్లి, ముదినేపల్లి ఎంపీపీలు శ్రీరామదుర్గాప్రసాద్, సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాధా, నాయకులు వీరరాజు, సంధ్య, వెంకటేశ్వరరావు, ఏసుబాబు, వెంకటేశ్వరరావు, రాజు, రఫీ, మోహనరావు, ప్రసాద్, రామారావు, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: సంక్షేమ పథకాల సృష్టి కర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలను నేటి తరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కూడలి వద్ద, చిన్న పాలకేంద్రం వద్ద, ఎలమర్రు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు టీ శ్రీనివాసరావు, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి, అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, వాసు, రాజు, శ్రీహరి, సురేష్, శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, పెద వెంకటేశ్వరరెడ్డి, సింహా పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వైఎస్సార్ బ్రిడ్జిపై వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, పార్టీ మండల యువజన అధ్యక్షుడు గుదే రవి, నాయకులు బలుసు జితేంద్ర, కొనాల ప్రసాద్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

■ గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు, డోకిపర్రులోని వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు శేషం గోపి, పెన్నేరు ప్రభాకరరావు, కనుమూరి రామిరెడ్డి, ఎండీ బాజీ, మండా దిలీప్‌కుమార్, పరిసిపోగు బాలయ్య, మండా దుర్గాప్రసాద్, ప్రవీణ్, జోగి లక్ష్మణ, వత్రపు సుబ్బారెడ్డి, సతీష్ రెడ్డి, నాగేంద్రం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శేరీగొల్వేపల్లిలో..

గుడివాడరూరల్: మండలంలోని శేరీగొల్వేపల్లిలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, నాయకులు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడిలో వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. పెదపారుపూడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ గోగం సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కూచిపూడిలో..

కూచిపూడి(మొవ్వ): వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని కై లే అనిల్‌కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెదపూడి–కూచిపూడి ప్రధాన కూడలిలోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మొవ్వ మండలం పరిధిలో కోసూరు, భట్లపెనుమర్రు, మొవ్వ, వేములమడ, మొవ్వ పాలెం, పెడసనగల్లు, కాజ, నిడుమోలు, పెదముత్తేవి గ్రామాల్లోని నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు నివాళుర్పించారు. కూచిపూడిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని బొమ్మినంపాడు, అల్లూరు, చిగురుకోట గ్రామాల్లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాల వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు దూలం వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. బొమ్మినంపాడులో వైఎస్సార్ నూతన విగ్రహానికి నివాళులర్పించి, ఎంపీపీ వినయ్ మాట్లాడారు.



గుడివాడ వర్ల వీధిలో నివాళులర్పిస్తున్న నాయకులు



నందివాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు, ఏసుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, రామకృష్ణ, జి.కోటేశ్వరరావు, ఎన్.కోటేశ్వరరావు, శ్రీరాములు, కోటయ్య, చంటి, చిన్నీ, సతీష్ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లి ఎస్సీ ఏరియాలో మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, చిగురుపాటి ఐజక్, తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నందివాడ బ్యాంకు సెంటర్లో సోమవారం ఆయన విగ్రహానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ పెయ్యల ఆదాము, దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, కష్టారెడ్డి, తోట నాగరాజు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



శేరీగొల్వేపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విక్టర్, గోళ్ల



పామర్రులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్



గుడివాడ నెహ్రూచౌక్ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

పవన్ అభిమానులు, టీడీపీ కార్యకర్తల బాహాబాహీ

గుడివాడరూరల్: గుడివాడలో డెప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ థియేటర్‌లో పవన్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు సోమవారం రాత్రి బాహాబాహీకి దిగారు. పవన్ అభిమానులపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పవన్ అభిమానులు ప్రతిఘటించారు. దీంతో ఒక్కసారిగా థియేటర్‌లో ఆందోళన నెలకొనడంతో సినిమా చూసేందుకు వచ్చిన అభిమానులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రెండు వర్గాలను చెదరగొట్టి పంపించేశారు.

స్వీట్లు పంపిణీ

గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు, వేమవరంలో డెప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి, కార్యకర్తలు, అభిమానులకు సోమవారం స్వీట్లు పంచిపెట్టారు.టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, విమానాశ్రయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కె.తులసిబాబు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కొనరాజు బాపయ్య చౌదరి పాల్గొన్నారు.

క్లుప్తంగా

జాబ్‌మేళా వాయిదా

కురుమద్దాలి(పామర్రు): మండలంలోని కురుమద్దాలిలోని కొసరాజు పూర్ణచంద్రరరావు కమ్యూనిటీ హాల్లో మంగళవారం జరగాల్సిన జాబ్‌మేళా భారీ వర్షాల కారణంగా వాయిదా పడినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్‌బాబు సోమవారం తెలిపారు. తదుపరి తేదీని పత్రికాప్రకటన ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం

వింజరంపాడు(పెదపారుపూడి): భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవటంతో ప్రభుత్వం విఫలమైందని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని వింజరంపాడులో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల నుంచి పంట పొలాల్లో ముంపు నీటినిక సంబంధించి కనీస చర్యలు అధికారులు తీసుకోవటం లేదన్నారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించపోతే ఆందోళన చేస్తామన్నారు. సర్పంచ్ కొమ్మ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్నారి, అశోక్ పాల్గొన్నారు.

సత్వర చర్యలు అవసరం

గుడ్లవల్లేరు: భారీ వర్షాలకు మునక బారిన పడి నానుతున్న వరి పొలాలకు సత్వర చర్యలు అవసరమని డీఏఓ ఎస్.పద్మావతి అన్నారు. వడ్లమన్నాడులో మునక బారిన వరి పొలాలను సోమవారం పరిశీలించారు. పిలక దశలో సాధారణ వరి రకాలు ఐదు రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉందని పద్మావతి అన్నారు. పిలక దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా 20 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలన్నారు. రైతు సంఘ నాయకుడు ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఇరిగేషన్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

పామర్రు: మండలంలోని ఇరిగేషన్ , డ్రెయినేజీ గట్లను ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని పామర్రు ఇరిగేషన్ ఏఈఈ విన్నకోట నాగ వెంకట రామ్‌కుమార్ అన్నారు. స్థానిక చల్లపల్లి రోడ్డులోని నాగులేరు కాలువ ఎడమ గట్టున ఉన్న పామర్రు మురుగు డ్రెయిన్‌ను సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పామర్రు చానల్ గట్లపై ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఆక్రమణలను తొలగింపునకు ఆ ప్రాంతంలో సర్వేలను నిర్వహించాలని రెవెన్యూ శాఖకు తెలియజేశామన్నారు.

క్షణ క్షణం.. భయం భయం

- గంట గంటకూ పెరిగిన వరద ఉద్ధృతి
- లంక గ్రామాల్లో పరిస్థితి దారుణం
- తోట్లవల్లూరు మండలంలో పడవ మునక



వరద బాధితులను పడవలో నది ఒడ్డుకు తీసుకొస్తున్న సిబ్బంది



నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే కుమార్‌రాజా



పాముల లంక నుంచి పడవలోని దివ్యాంగుడిని పునరావాస కేంద్రానికి తరలిస్తున్న సిబ్బంది

పామర్రు(తోట్లవల్లూరు): ప్రకాశం బ్యారేజ్ నుంచి వస్తున్న వరద నీరు గంట గంటకు పెరుగుతూ ఉండటంతో తోట్లవల్లూరు మండలంలోని లంక గ్రామాలు ప్రమాదపుటంచున చేరాయి. లంక గ్రామాల్లోని ప్రజలు ఆదివారం రాత్రి అంతా భయం భయంగా గడిపారు. సోమవారం తెల్లవారేసరికి వరద ఉద్ధృతంగా మారడంతో భయం మరింత తీవ్ర తరంగా మారిందని పాముల లంక వాసులు తెలిపారు. పాములలంకలో మొత్తం 700 మందికిపైగా జనాభా ఉంటే సోమవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు 513 మందిని నది ఒడ్డుకు చేర్పించారు. మిగిలిన వారిని కూడా పడవల్లో ఒడ్డుకు తీసుకురావాల్సి ఉంది.

వరద ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి సవిత

తోట్లవల్లూరు మండలంలో కృష్ణానది పరివాహక ప్రాంతాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పరిశీలించారు. వరద పరిస్థితిని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తగు విధమైన తక్షణ చర్యలు నిర్వహించి వరద బారి నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్పించాలని ఆదేశించారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నది ఒడ్డుకు వచ్చే బాధితులను పరామర్శించారు. అనంతరం వారిని స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలింపు చర్యలు చేపట్టారు.

పడవ మునక.. అందరూ క్షేమం

తోట్లవల్లూరు మండలం ఐలూరుకు సమీపంలో కనిగిరిలంక నుంచి ములకలపల్లికి పడవలో వస్తున్న ముగ్గురు గ్రామస్తులు, ఇద్దరు పడవ నిర్వాహకులు, ముగ్గురు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది మొత్తం ఎనిమిది మందితో వస్తున్న పడవ వరద ఉద్ధృతికి తిరగబడింది. దీని వెనుకాలే వస్తున్న మరొక బోటు అందులోని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అందరూ కలిసి తిరగబడిన పడవలోని వారిని కాపాడారు.

నీటమునిగిన ఉద్యాన పంటలు

పమిడిముక్కల: మండలంలోని లంకపల్లి, ఐనపూరు గ్రామాలు కృష్ణానది కరకట్ట వెంబడి ఉన్నాయి. నదిలో వరద ఉధృతి పెరిగి కరకట్ట అంచులకు తాకింది. దీంతో ఆ రెండు గ్రామాల పరిధిలో మూడు చోట్ల కరకట్ట కోతకు గురికాగా అధికారుల యుద్ధప్రాతిపదికన ఇసుకబస్తాలతో పూడ్చించారు. ఉద్యాన పంటలైన పసుపు, కంద, అరటి, మిర్చి పూర్తిగా నీటమునిగాయి. జేసీ గీతాంజలి శర్మ, ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఐనపూరు వద్ద వరద ఉద్ధృతిని పరిశీలించారు.

రైతులను ముంచిన భారీ వర్షాలు

గుడ్లవల్లేరు: మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు రైతులకు తీరని నష్టం వాటిల్లింది. రోజుల తరబడి వర్షపునీటిలో నానుతున్న



దోకిపర్రు గుర్రపు దొడ్డిలో నీట మునిగిన వరిని చూపుతున్న రైతులు

పొలాలు కుళ్లిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న వడ్లమన్నాడు డ్రెయిన్ కారణంగా దోకిపర్రు, వడ్లమన్నాడు ప్రాంతాల్లో ఇప్పటికి 1,250 ఎకరాలు నీటిలో నానుతున్నాయని రైతులు వాపోయారు.

నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలంలో వరద ప్రభావంతో నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తోట్లవల్లూరు మండలంలో వరద ప్రభావితప్రాంతాలను, స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావంతో అనేక మంది నివాసాలను కోల్పోయారని, రైతుల పంటలు నీటిపాలయ్యాయన్నారు. తక్షణమై బాధిత కుటుంబాలకు తగు విధమైన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రంలోని బాధితులకు సమయం దాటినా భోజనం పెట్టక పోవడంపై నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లంక గ్రామాల్లో ఇంకా మిగిలి ఉన్న వారిని కూడా సత్వరమే కేంద్రాల వద్దకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

పైర్లను కాపాడుకోండి

ముదినేపల్లి రూరల్: భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను కాపాడుకునేందుకు రైతులు తక్షణమే చర్యలు చేపట్టాలని తహసీల్దార్ షేక్ సుభాని, మండవల్లి సబ్ డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి, మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ రైతులను కోరారు. వర్షాల వలన ముంపు బారిన పడ్డ ఊటుకూరు, దేవపూడి, వణుదుర్రు, ఉప్పరగూడెం, కోమర్రు గ్రామాల్లోని పొలాలను అధికారులు సోమవారం పరిశీలించారు.

మట్టి దిబ్బలతో అవరోధం

కైకలూరు: వరద నీటిని సముద్రానికి పంపించే క్రమంలో ప్రధాన భూమిక పోషించే సర్కారు కాలువ వారధి అడుగు భాగాన కాంట్రాక్టర్ వదిలిన మట్టి దిబ్బల వలన నీటి ప్రవాహానికి అవరోధం కలుగుతోందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఆరోపించారు. వరద నీటితో ముంపు బారిన పడుతున్న కొల్లేరు గ్రామాలను ఆయన సోమవారం పరిశీలించారు. ముందుగా మండవల్లి మండలం పెదఎడ్లగాడి వంతెన వద్ద ఖానాలలో పెరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. మండవల్లి తహసీల్దారుతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మట్టి దిబ్బల తొలగింపుపై కలెక్టర్‌కు వివరిస్తానని ఎమ్మెల్సీ చెప్పారు.

వరద బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కలెక్టర్ బాలాజీ

పామర్రు(తోట్లవల్లూరు): పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు నాణ్యమై ఆహారం అందించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం సందర్శించి, వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో తీసుకుంటున్న సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా స్థానిక నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గంలో వరద పరిస్థితి, సహాయ కార్యక్రమాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ లంక గ్రామాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయ కార్యక్రమాలు ఇప్పటికే పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డీపీఓ నాగేశ్వర నాయిక్, తహసీల్దార్ కుసుమకుమారి పాల్గొన్నారు.

ముంపులోనే వరి పంట

గుడివాడరూరల్: మూడు రోజులు కురిసిన వర్షాలకు గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో ఎనిమిది వేల ఎకరాలు వరి పంట నీట మునిగిపోయింది. సోమవారం వరకు పంట పొలాల్లో నీరు బయటకు పోయే మార్గాలు కన్పించ లేదు. దీనికి డ్రెయినేజీ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ముంపు ఉన్న బుడమేరు పరివాహక ప్రాంతాలైన పుట్టగుంట, ఎల్‌ఎన్‌పురం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాల్సిన వసతులను అధికారులు కల్పించారు.

పుట్టగుంటలో..

నీట మునిగిన వరి పంట పొలాలను వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించి రైతులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పుట్టగుంటలో వ్యవసాయశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి అధికారులతో కలసి పంట పొలాలను పరిశీలించి అంచనాలను రూపొందిస్తున్నారు. సుమారు 2,800 ఎకరాల వరి నీట మునిగిందని అధికారుల అంచనా వేశారు. గుడివాడ మండలంలోని పెద ఎరుకపాడు, తటివర్రు గ్రామాల్లో ఏఓ అనంతలక్ష్మి శాస్త్రవేత్తలతో కలసి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. రెండు వేల ఎకరాలు పంట నీట మునిగినట్లు అంచనా వేశారు. గుడ్లవల్లేరు మండలంలో 3,800 ఎకరాలు వరి నీట మునిగినట్లు అధికారులు అంచనాలు రూపొందించారు.

పామర్రు: పామర్రు, నిమ్మకూరు, రాపర్ల, నెమ్మలూరులో ముంపుకు గురైన వరి పొలాలను వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. మచిలీపట్నం డీఆర్సీ జిల్లా ట్రెయినింగ్ కో–ఆర్డినేటర్ కె.జ్యోతి రమణి, డీఆర్సీ ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ పద్మజ, శాస్త్రవేత్తలు డాక్టరు సుధారాణి, పద్మావతి, మంజువాణి, ఏడీఏ స్వర్ణలత, ఏఓ శివనాగరాణి పాల్గొన్నారు.

పేదల దేవుడు వైఎస్సార్

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు



కైకలూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



వీరంకిలాకులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, నాయకులు

పమిడిముక్కల: పేదల దేవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పమిడిముక్కల, వీరంకిలాకు సెంటర్, కపిలేశ్వరపురం, ఐనపూరు గ్రామాల్లో మహానేత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పూలమాలేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక 35వ వార్డు వర్లవీధిలో వైఎస్సార్ సీపీ నాయకులు దివంగత నేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యేషయ్య, క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, జిల్లా కార్యదర్శి వెంపటి సైమన్, బీసీ సెల్ అధ్యక్షుడు నయనవరపు శేషుబాబు, నాయకులు చిన నారాయణరెడ్డి, రామ్మోహన్, ఆంజనేయప్రసాదు, జూనియర్ జమదగ్ని, మహిళా నాయకులు రమీజా, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



బొమ్మినంపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దూలం వినయ్

– నెహ్రూచౌక్ సెంటర్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కర్రే నాని బి. జితేంద్ర, పంతగాని సురేష, ప్రశాంత్, రామకృష్ణ, చుండూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: సంక్షేమ పథకాల సృష్టి కర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలను నేటి తరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కూడలి వద్ద, చిన్న పాలకేంద్రం వద్ద, ఎలమర్రు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు టీ శ్రీనివాసరావు, నాయకులు శ్రీనాథ్ రెడ్డి, సురేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి, అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, వాసు, రాజు, శ్రీహరి, సురేష్, శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, పెద వెంకటేశ్వరరెడ్డి, సింహా పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నందివాడ బ్యాంకు సెంటర్లో సోమవారం ఆయన విగ్రహానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాము, దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, కష్టారెడ్డి, తోట నాగరాజు, నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వైఎస్సార్ బ్రిడ్జిపై వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, పార్టీ మండల యువజన అధ్యక్షుడు గుదే రవి, నాయకులు బలుసు జితేంద్ర, కొనాల ప్రసాద్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

■ గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు, దోకిపర్రులోని వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు శేషం గోపి, పెన్నేరు ప్రభాకరరావు, కనుమూరి రామిరెడ్డి, ఎండీ బాజీ, మండా దిలీప్‌కుమార్, పరిసిపోగు బాలయ్య, మండా దుర్గాప్రసాద్, ప్రవీణ్, జోగి లక్ష్మణ, వట్రపు సుబ్బారెడ్డి, సతీష్ రెడ్డి, నాగేంద్రం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శేరీగొల్వేపల్లిలో..

గుడివాడరూరల్: మండలంలోని శేరీగొల్వేపల్లిలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, నాయకులు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడిలో వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. పెదపారుపూడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ గోగం సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కూచిపూడిలో..

కూచిపూడి(మొవ్వ): వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని కైలే అనిల్‌కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెదపూడి–కూచిపూడి ప్రధాన కూడలిలోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మొవ్వ మండలం పరిధిలో కోసూరు, భట్లపెనుమర్రు, మొవ్వ, వేములమడ, మొవ్వ పాలెం, పెడసనగల్లు, కాజ, నిడుమోలు, పెదముత్తేవి గ్రామాల్లోని నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు నివాళుర్పించారు. కూచిపూడిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని బొమ్మినంపాడు, అల్లూరు, చిగురుకోట గ్రామాల్లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాల వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు దూలం వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. బొమ్మినంపాడులో వైఎస్సార్ నూతన విగ్రహానికి నివాళులర్పించి, ఎంపీపీ వినయ్ మాట్లాడారు. హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు, ఏసుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, రామకృష్ణ, జి.కోటేశ్వరరావు, ఎస్.కోటేశ్వరరావు, శ్రీరాములు, కోటయ్య, చంటి, చిన్నీ, సతీష్ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లి ఎస్సీ ఏరియాలో మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, చిగురుపాటి ఐజక్, తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ వర్ల వీధిలో నివాళులర్పిస్తున్న నాయకులు



నందివాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కైకలూరులో..

కై కలూరు: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కై కలూరు సంత మార్కెట్ వద్ద 24 అడుగుల వైఎస్సార్ భారీ విగ్రహానికి నాయకులతో కలిసి సోమవారం నివాళులర్పించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ పాల్గొన్నారు. కొట్టాడలో, కలిదిండి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు జాన్‌బాషా, కందుల వెంకటేశ్వరరావు వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. మండవల్లి, ముదినేపల్లి ఎంపీపీలు శ్రీరామదుర్గాప్రసాద్, సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాథా, నాయకులు వీర రాజు, సంధ్య, వెంకటేశ్వరరావు, ఏసుబాబు, వెంకటేశ్వరరావు, రాజు, రఫీ, మోహన రావు, ప్రసాద్, రామా రావు, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.



శేరీగొల్వేపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విక్టర్, గోళ్ల



పామర్రులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్



గుడివాడ నెహ్రూచౌక్ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

పవన్ అభిమానులు, టీడీపీ కార్యకర్తల బాహాబాహీ

గుడివాడరూరల్: గుడివాడలో డెప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ థియేటర్‌లో పవన్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు సోమవారం రాత్రి బాహాబాహీకి దిగారు. పవన్ అభిమానులపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పవన్ అభిమానులు ప్రతిఘటించారు. దీంతో ఒక్కసారిగా థియేటర్‌లో ఆందోళన నెలకొనడంతో సినిమా చూసేందుకు వచ్చిన అభిమానులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రెండు వర్గాలను చెదరగొట్టి పంపించేశారు.

స్వీట్లు పంపిణీ

గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు, వేమవరంలో డెప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి, కార్యకర్తలు, అభిమానులకు సోమవారం స్వీట్లు పంచిపెట్టారు.టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, విమానాశ్రయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కె.తులసిబాబు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.